RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 288 పేజీలు : 6 వెల: రూ : 2 గురువారం, 7 - మార్చి 2024


## నీటి అడుగున తొలి మెట్రో రైలు ప్రారంభించిన మోదీ.



**విద్యార్థులతో కలిసి ట్రయల్ రన్ జర్నీ**

ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం దేశ వ్యాప్తంగా పలు మెట్రో ప్రాజెక్ట్‌లను ప్రారంభించారు. దీనిలో భాగంగా పశ్చిమబెంగాల్ రాష్ట్రం కోల్‌కతాలో నిర్మించిన దేశంలోనే మొట్టమొదటి అండర్ వాటర్ మెట్రో మార్గాన్ని బుధవారం ప్రధాన మోదీ ప్రారంభించారు. హౌరా మైదాన్ - ఎస్ప్లనేడ్ మెట్రో సెక్షన్ వెళ్లే మార్గంలో ఉన్న హుగ్లీ నది కింద ఈ టన్నెల్‌ను నిర్మించారు. హౌరా మెట్రో స్టేషన్ దేశంలోనే అత్యంత లోతైన మెట్రో స్టేషన్‌గా రికార్డు సొంతం. నీటి అడుగున తొలి మెట్రో రైలు ప్రారంభించిన మోదీ.విద్యార్థులతో కలిసి ట్రయల్ రన్ జర్నీ కోల్‌కతా, మార్చి 6: ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం దేశ వ్యాప్తంగా పలు మెట్రో ప్రాజెక్ట్‌లను ప్రారంభించారు. దీనిలో భాగంగా పశ్చిమబెంగాల్ రాష్ట్రం కోల్‌కతాలో నిర్మించిన దేశంలోనే మొట్టమొదటి అండర్ వాటర్ మెట్రో మార్గాన్ని బుధవారం ప్రధాన మోదీ ప్రారంభించారు. హౌరా మైదాన్ %--% ఎస్ప్లనేడ్ మెట్రో సెక్షన్ వెళ్లే మార్గంలో ఉన్న హుగ్లీ నది కింద ఈ టన్నెల్‌ను నిర్మించారు. హౌరా మెట్రో స్టేషన్ దేశంలోనే అత్యంత లోతైన మెట్రో స్టేషన్‌గా రికార్డు సొంతం చేసుకుంది. ఈ కొత్త మెట్రో రూట్‌తో కోల్‌కతాలో రవాణా వ్యవస్థ మరింత సులభతరం కానుంది. కోల్‌కతాలో జరిగిన అండర్ వాటర్ మెట్రో టన్నెల్ ప్రారంభ వేడుక అనంతరం మోదీ విద్యార్థులతో కలిసి తొలిసారి ఈ మెట్రోలో ప్రయాణించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ విద్యార్థులతో ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.ఎస్ప్లనేడ్ నుంచి హావ్డా మైదాన్ స్టేషన్ వరకు ప్రధాని ప్రయాణించారు. సుమారు రూ.120 కోట్ల వ్యయంతో 16.6 కిలోమీటర్ల మేర ఈ మార్గాన్ని నిర్మించారు. హుగ్లీ నది కింద నిర్మించిన ఈ అండర్ వాటర్ మెట్రో రైలు మార్గం కోల్‌కతాలోని రెండు జంట నగరాలైన హౌరా %--% సాల్ట్ లేక్‌లను కలుపుతుంది. అండర్‌వాటర్ మెట్రో రైలులో మోదీతో పాటు రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత మజుందార్, ఎమ్మెల్యే సువేందు అధికారి ప్రయాణించారు. అనంతరం మెట్రో సిబ్బందితో ప్రధాని మాట్లాడారు. వారు అండర్‌వాటర్ మెట్రో రైలు విశేషాలను మోదీకి వివరించారు. దీంతో పాటు కవి సుభాష్- హేమంత ముఖోపాధ్యాయ మెట్రో స్టేషన్, తరతాలా-మజేర్‌హట్ మెట్రో సెక్షన్‌లను కూడా ప్రధాని మోదీ ఈ రోజు ప్రారంభించారు.

## గురువారం తెలంగాణ పదో తరగతి హాల్‌టికెట్లు విడుదల.




**మార్చి 18 నుంచి పరీక్షలు**

హైదరాబాద్, మార్చి 6: తెలంగాణలో 2023-24 విద్యా సంవత్సారానికి గానూ మార్చి 18 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరనున్న సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు సంబంధించిన టెన్త్ హాల్‌టికెట్లను ఎస్ఎస్‌సీ బోర్డు గురువారం (మార్చి 7) విడుదల చేయనుంది. రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 18వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పరీక్షల నిర్వహణకు ఇప్పటికే టైం టేబుల్ కూడా బోర్డు ప్రకటించింది. ఆయా తేదీల్లో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పదో తరగతి పరీక్షలు జరుగుతాయి. పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించేందుకు ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాట్లు ప్రారంభించింది. ఈ ఏడాది దాదాపు 5.07 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 2,700 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ఉన్నతాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## గ్రూప్-1, 2, 3 పరీక్షల తేదీలు ఖరారు చేసిన టీఎస్‌పీఎస్సీ




హైదరాబాద్ : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక ప్రకటన చేసింది. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షలకు సంబంధించిన తేదీలను ఖరారు చేసింది. గ్రూప్ -2 రాతపరీక్షలను ఆగస్టు 7, 8 తేదీల్లో, నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 పరీక్షలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 21 నుంచి గ్రూప్-1 మెయిన్స్ నిర్వహించనున్నట్లు టీఎస్‌పీఎస్సీ స్పష్టం చేసింది. జూన్ 9వ తేదీన గ్రూప్-1 ప్రిలిమ్స్ నిర్వహించనున్నట్లు ఇప్పటికే టీఎస్‌పీఎస్సీ ప్రకటించిన సంగతి తెలిసిందే. గ్రూప్-1 కింద 563, గ్రూప్-2లో 783, గ్రూప్-3 కింద 1388 పోస్టులను భర్తీ చేయనున్నారు.

## హైలైట్స్

## మేము, మా బూత్, సిద్ధం



చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ :వచ్చే 45 రోజుల్లో ఓటర్స్ బలోపతం చేసి బూత్ కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లదే బాధ్యత అని చింతలపూడి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి. కంభం విజయరాజు సూచించారు. జంగారెడ్డిగూడెంలో జరిగిన కార్యక్రమంలో ఆయన నాయకులను కార్యకర్తలను కోరారు. వచ్చే ఎన్నికల్లో ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి సునీల్ కుమార్, చింతలపూడి నియోజకవర్గ అభ్యర్థి అయిన కంభం.విజయరాజు అను నన్ను, అత్యధిక ఓట్లు మెజార్టీతో గెలిపించి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయవలసిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ చేసే ఎత్తులు కు ఎత్తుల్ని తిప్పి కొట్టి ప్రతి ఓటర్ కు మనం అందజేసే సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తూ అదేవిధంగా 2024 ఎన్నికల్లో గెలుపుతో ఈ సంక్షేమ పథకాలతో పాటు మరికొన్ని సంక్షేమ పథకాలు కూడా అందజేసారని ప్రతి ఓటర్ కు తెలపండన్నారు. తెలుగుదేశం పార్టీ గనుక వస్తే మళ్లీ జన్మభూమి కమిటీలు ప్రారంభమై ప్రతి ఒక్కరు దగ్గర దోచుకోవటం దాచుకోవడమే జరుగుతుంది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పాఠశాల రూపురేఖలు మారి విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఇస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి.సునీల్ కుమార్ జంగారెడ్డిగూడెం వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాని కావడం తధ్యం



**-శివరాజ్ సింగ్ చౌహాన్ పర్యటనను విజయవంతం చేయాలి**


**-రాష్ట్రంలో బిజెపి గెలుపుకు సైనికుల్లా కృషి చేయాలి**

**-బిజెపి శ్రేణులకు పురంధేశ్వరి పిలుపు.**

గూడూరు, వాస్తవ తెలంగాణ :భారతదేశానికి నరేంద్రమోడీ మూడోసారి ప్రధాని మంత్రి కావడం తద్యమని ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి పేర్కొన్నారు.బుధవారం విజయవాడ బిజెపి కార్యాలయం లో గూడూరు నియోజకవర్గ పార్టీ నాయుకులతో రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి,రాష్ట్ర సంఘటనా మంత్రి మధుకర్ జీ లు సమీక్షా నిర్వహించారు. సమావేశానికి ముందుగా రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి,మధుకర్ జీ లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షరాలు మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన నెల్లూరు లో మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నిర్వహించనున్న పర్యటనను విజయవంతం చేసేందుకు శక్తి కేంద్ర ప్రముఖులు, బూత్ అధ్యక్షులు, భూత కమిటీ సభ్యులు, నాయుకులు,కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.పార్టీ దిశా నిర్దేశం యొక్క విధానాలను,కేంద్ర ప్రభుత్వం రూపొందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి రాష్ట్రంలో అత్యధిక ఎమ్మెల్యేలు, ఎంపిలు గెలిచేలా కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో ,తిరుపతి పార్లమెంటు జిల్లా కోరు కమిటీ సభ్యులు, సీనియర్ బిజెపి నాయకులు దువ్వూరు గిరిధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరావు,, గూడూరు అర్బన్ మండలాధ్యక్షులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు,, సీనియర్ బిజెపి నాయకులు పాదర్తి కోటారెడ్డి, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి అన్నము రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి తదితరలు న్నారు

## మన ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం - సీఎం జగన్









**వర్షాభావం, తుపాను వల్ల నష్టపోయిన రైతులకు రూ.1300 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ :సీఎం జగన్**

**రాష్ట్ర వ్యాప్తంగా 3.25 లక్షల టన్నుల రంగుమారిన, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేశాం.**

**ఈ 58 నెలల కాలంలో ఉచిత బీమా కింద రూ. 7,802 కోట్లను రైతులకు చెల్లించాం**

అమరావతి(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :మన ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని ముఖ్యమంత్రి జగన్ పేర్కొన్నారు. ఖరీఫ్ వర్షాభావం వల్ల, మిచాంగ్ తుపాను వల్ల నష్టపోయిన రైతులకు సీజన్ ముగిసేలోగా రైతన్నలకు తోడుగా, అండగా ప్రభుత్వం ఉంటుందనే భరోసాను కల్పిస్తూ అడుగులు ముందుకేస్తున్నామన్నారు. రైతులకు నష్టం జరిగితే ప్రభుత్వాలు ఇంత క్రమం తప్పకుండా, పారదర్శకంగా చేయాల్సిన మంచి రాష్ట్రంలో ఎప్పుడూ చేయలేదు.మొట్టమొదటి సారిగా పరిస్థితులు మార్చాం. గ్రామస్థాయిలో ఆర్బీకేలు, సచివాలయాలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల ఖరీఫ్%--%2023లో ఏర్పడిన కరువు సాయంతో పాటు రబీ సీజన్ ఆరంభంలో గతేడాది డిసెంబర్‌లో సంభవించిన మిచాంగ్ తుపాన్ వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు పెట్టుబడి రాయితీ(పంట నష్టపరిహారం)ని ఏపీ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ విపత్తుల వల్ల నష్టపోయిన 11.59 లక్షల మంది రైతుల ఖాతాలకు రూ. 1,294.58 కోట్ల పరిహారాన్ని ముఖ్యమంత్రి జగన్ బుధవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి బటన్ నొక్కి జమ చేశారు.గతేడాది ఖరీఫ్ వర్షాభావం వల్ల నష్టపోయిన రైతులకు, ఈ రబీ సీజన్‌లో మిచాంగ్ తుపాన్ కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం భరోసాను కల్పిస్తూ అడుగులు వేస్తున్నాం. ఏపీలో ఈ మాదిరిగా ప్రభుత్వాలు రైతులకు ఏదైన నష్టం జరిగితే ఇంత పారదర్శకంగా చేసిన సందర్భాలు లేవు. ఏ రోజు కూడా ఇలాంటి పరిస్థితి గత ఐదేళ్లలోజరగలేదు. మొట్ట మొదటిసారిగా పరిస్థితులు మారాయి. గ్రామ స్థాయిలోనే సచివాలయ వ్యవస్థ, ఆర్బీకే వ్యవస్థలు రావడంతో పరిస్థితులు మారాయి. పంట వేసిన వెంటనే ఈ%--%క్రాప్ నమోదు చేస్తున్నారు. పూర్తి డేటా అందుబాటులోకి రావడంతో వరదలు, మరో కారణం వల్ల ఏ పంట నష్టం జరిగినా అత్యంత పారదర్శకంగా జాబితాను రూపొందిస్తున్నాం. సచివాలయ పరిధిలో లిస్ట్ ఏర్పాటు చేసి రైతులు చూసుకునే వెసులుబాటు కూడా అందుబాటులో ఉంటుంది. ఇలాంటి గొప్ప వ్యవస్థ గ్రామ స్థాయిలోకి రావడం, ఎక్కడా కూడా వివక్ష లేకుండా పూర్తి పారదర్శకంగా పరిహారం అందజేస్తున్నాం. ప్రతి రైతుకు కూడా అందాల్సిన సాయం, అందాల్సిన సమయంలో అందిస్తున్నది కేవలం ఈ 57 నెలల పాలనలోనే జరుగుతుంది. నిజంగా ఇది రైతు పక్షపాత ప్రభుత్వమని సంతోషంగా చెబుతున్నాను. గతంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదు. ఈ రోజు ప్రభుత్వం నమ్మకం కలిగిస్తూ అడుగులు ముందుకు వేస్తోంది.మిచాంగ్ తుపాన్‌లో పంట నష్టపోతే, రంగు మారిన ధాన్యం గతంలో ఎప్పుడూ చూడలేదు. ఈ ప్రభుత్వంలో రైతు నష్టపోకూడదని మొట్ట మొదటిసారిగా అటువంటి ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తున్నాం. మిచాంగ్ తుపాన్‌లో రంగుమారిన, తడిసిన ధ్యానం 3 లక్షల టన్నులు కొనుగోలు చేసింది. అన్ని రకాలుగా అందాల్సిన సాయాన్ని అందించాం.గతేడాది ఖరీఫ్‌లో వర్షాభావం, రబీలో వచ్చిన మిచాంగ్ తుపాన్‌లో నష్టపోయిన 11.60 లక్షల మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీగా రూ.12.90 కోట్లు ఈ రోజు విడుదల చేస్తూ అడుగులు ముందుకు వేస్తున్నాం. ప్రతి అడుగులోనూ కూడా రైతులకు ఎప్పుడు సహాయం అందాలి. ఎప్పుడు తోడుగా ఉండాలని సమయానికి అందిస్తున్నాం. ఈ 58 నెలల కాలంలో 58.56 లక్షల మంది రైతులకు రూ.7800 కోట్లు ఇన్సరెన్స్ సొమ్ము అందించాం. రైతుల నుంచి ప్రీమియం కట్టించుకోలేదు. గత ప్రభుత్వ పాలనతో పోల్చితే ఇన్సూరెన్స్ 30.08 లక్షల మందికి మాత్రమే అందించారు. ప్రతి ఏటా చంద్రబాబు పాలనలో కరువే. రూ.3411 కోట్లు మాత్రమే గత ప్రభుత్వం ఇచ్చింది. మన ప్రభుత్వం వచ్చిన తరువాత దేవుడి దయతో వర్షాలు సకాలంలో పడుతున్నాయి. కరువు మండలాలు ప్రకటించాల్సిన అవసరం రాలేదు. 54.50 లక్షల మందికి తోడుగా నిలిచాం. రైతులకు ఈ%--%క్రాప్ ద్వారా ఇన్సూరెన్స్ అందిస్తున్నాం. గతంలో రైతులు బ్యాంకు రుణాలు తీసుకున్న సమయంలోనే 5 శాతం ప్రీమియం తీసుకునేవారు. అలాంటి పరిస్థితి నుంచి ఈ రోజు ఎన్నో మార్పులు జరిగాయి. ఇది కొత్త ఒరవడి అన్నది ఈ 58 నెలల పాలనలోనే జరిగింది. ప్రతి రైతుకు రూ.31500 ఇచ్చింది గతంలో ఎప్పుడూ లేదు. రైతులు సాగు చేసే సమయంలో ప్రభుత్వం అండగా నిలిచిన సందర్భాలు ఎప్పుడూ లేవు. 63 శాతం మంది రైతులకు 0.5 హెక్టార్ మాత్రమే భూములు ఉన్నాయి. ఈ రైతులకు క్రమం తప్పకుండా రైతు భరోసా సాయం క్రమం తప్పకుండా అందిస్తుండటంతో రైతులకు 80 శాతం పెట్టుబడిసాయంగా ఉపయోగపడుతోంది. ఈ నాలుగేళ్లలో సమృద్ధిగా వర్షాలు కురిశాయి. గతేడాది మాత్రం కొంత వర్షాభావ పరిస్థితుల్లో 7 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాం. ఈ ప్రాంతాల్లో వ్యవసాయ, ఉద్యాన పంటలు నష్టపోయిన రైతులకు ఈ రోజు నష్టపరిహారం అందిస్తున్నాం. ఈ రోజు రూ.840 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తున్నాం. మిచాంగ్ తుపాన్‌లో నష్టపోయిన 4.60 లక్షల మందికి ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తున్నాం. 11 లక్షల మంది రైతులకు రూ.1300 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తున్నాం. రైతు ఎక్కడా కూడా నష్టపోకూడదు. ప్రత్యామ్నయ పంటల సాగు కోసం విత్తనాలు అందిస్తున్నాం. ఉలువలు, అలసందా, కందులు, రాగి, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పంటల సాగు కోసం 30 వేల క్వింటాళ్ల విత్తనాలు సరఫరా చేశాం.మిచాంగ్ తుపాన్‌లో నష్టపోయిన రైతులకు 80 శాతం సబ్సిడీతో విత్తనాలు అందించాం. ఆర్బీకేల ద్వారా సరఫరా చేసి రైతులకు తోడుగా నిలిచాం. ఇది మీ ప్రభుత్వం ..మీకు ఏ ఇబ్బంది వచ్చినా కూడా ప్రభుత్వం వెంటనే స్పందిస్తుంది. ఈ కార్యక్రమం వల్ల నష్టపోయిన రైతులకు ఊరట రావాలని ఆకాంక్షిస్తూ సీఎం వైయస్ జగన్ బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో ఇన్‌పుట్ సబ్సిడీ జమ చేశారు.

# మహాశివరాత్రి సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్




**– ముఖ్యఅతిథిగా హాజరుకానున్న మందముల పరమేశ్వర్ రెడ్డి**

చిలుకానగర్, మార్చి 6( వాస్తవ తెలంగాణ ):చిలుకానగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్( షార్ట్ పిచ్) నిర్వహిస్తున్నట్లు రెబల్ ఉదయ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారని గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తారని తెలిపారు. గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతిగా 20 వేల నగదు, ద్వితీయ బహుమతి పదివేల రూపాయలు, మూడు, నాలుగు




విజేతలకు 3000 చొప్పున నగదు అందజేయనున్నట్లు తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనే జట్లకు ఎనిమిది మంది ప్లేయర్స్ టీం కు 500 రూపాయల ఎంట్రీ ఫీజు ఉంటుందని వివరించారు. ఆదర్శనగర్ సెయింట్ మార్క్ స్కూల్ ప్రక్కన ఈ క్రికెట్ మెన్ టోర్నమెంట్ జరుగుతుందని వెల్లడించారు. ఇతర వివరాలకు 93923 2011, 9059749578, 7013774950, 7093335593 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని ములకలపల్లి

# స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర ఆలయం సందర్శించి స్వామిని దర్శించుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





ఉప్పల్, మార్చి 6( వాస్తవ తెలంగాణ ):యాదాద్రి జిల్లా భువనగిరిలో మానేపల్లి కుటుంబం, మానేపల్లి చారిటేబుల్ ట్రస్ట్ అధినేత మానేపల్లి రామారావు 22 ఎకరాలలో నిర్మించిన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర ఆలయం ప్రాణ ప్రతిష్ట,ఆలయ ప్రారంభోత్సవం చేస్తున్న సందర్భంగా బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు.

# ఎల్ ఆర్ ఎస్ పై మాట తప్పి.. ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం






**– ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్, మార్చి 6( వాస్తవ తెలంగాణ):** ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం వద్ద భారత రాష్ట్ర సమితి ( బి ఆర్ ఎస్ ) పార్టీ పిలుపు మేరకు ఎల్ ఆర్ ఎస్ విషయం లో కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ ఉప్పల్ సర్కిల్ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి , తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, పసుల ప్రభాకర్ రెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్.ఆర్.ఎస్ పేరుతో 20వేల కోట్లు దండుకునేందుకు 25 లక్షల కుటుంబాలపై అధిక భారం మోపుతుందన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఉచితంగా చేయాలని, చేసే వరకు వదిలిపెట్టం... బిఆర్ఎస్ తరఫున పోరాడుతమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ , మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, గ్రేటర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయిజన్ శేఖర్,మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, శ్రీనివాస్ రెడ్డి , గంధం




జ్యోత్స్న నాగేశ్వర్ రావు డివిజన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఉద్యమ నాయకులు, మహిళా నాయకురాలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రామంతపూర్ డివిజన్ లో పలు అభివృద్ధి పనులను కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు తో కలిసి ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





రామంతపూర్, మార్చి 6( వాస్తవ తెలంగాణ ): ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న గోఖలే నగర్, బృందావన్ గార్డెన్, నుండి శారద నగర్, మెయిన్ రోడ్డు వరకు 15 లక్షల వ్యయంతో చేపట్టే నూతనంగా డ్రైనేజీ పై లైన్ పనులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రామంతపూర్ డివిజన్ ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులు కేటాయింపజేసేందుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు మాట్లాడుతూ ఈ కాలనీలలో ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులకు గురయ్యారని, నూతన పైప్ లైన్ వేయడంతో కాలనీవాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు కాలనీలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కాపర్తి కృష్ణమోహన్, నిరంజన్ గౌడ్ బీఆర్ఎస్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, ముస్తాక్, దయాకర్ రెడ్డి, బోసాని పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొంపల్లి రవీందర్ ముదిరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి







చిలుకానగర్ , మార్చి 6( వాస్తవ తెలంగాణ ): చిలుకా నగర్ డివిజన్ సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కొంపల్లి రవీందర్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. కొంపల్లి రవీందర్ ను శాలువాతో ఘనంగా సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయి జెన్ శేఖర్, గంధం నాగేశ్వరరావు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు, మహిళా కార్పొరేటర్లు, మహిళా నాయకురాళ్లు పాల్గొని కొంపల్లి రవీందర్ ముదిరాజు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# మంత్రి పొంగులేటిని మర్యాద పూర్వకంగా కలిసిన ఇర్షాద్ ఖాన్





**ఉప్పల్, మార్చి 6( వాస్తవ తెలంగాణ ):** బీఆర్ఎస్ ని విడి ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన మైనారిటీ యువ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్ ) మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రి తుమ్మల సమక్షంలో ఇటీవలే చేరిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ నా గురు సమానులు అయిన మంత్రి శ్రీనివాస్ రెడ్డి ని కలవడం ఆనందంగా ఉంది అన్నారు. మా బంధం ఈనాటిది కాదని చాలా సంవత్సరాలుగా నన్ను బుజం తడుతూ నన్ను ముందుకు నడిపిస్తున్న మా గురు సమానులతో ప్రయాణించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కారుడు కాంగ్రెస్ నాయకుడు గరిక సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్య ధామం ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అగోరి గురు రాజా స్వామి



**–పాల్గొన్న గుడి మధుసూదన్ దంపతులు, పొద్దుటూరి శోభారాణి వెంకటేష్ గుప్తా దంపతులు**

ఉప్పల్, మార్చి 6( వాస్తవ తెలంగాణ ):ద్వారక శ్రీకృష్ణుని దివ్య క్షేత్రాలలో అతి విశిష్టమైంది. ఈ ఆలయం భారదేశంలోని పవిత్రమైన చార్ధాం హిందూ భక్తియాత్రలో ఒకటిగా భావించబడుతుంది.గుజరాత్ లోని దివ్యధామం ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అగోరి గురు రాజా స్వామి, జి ఎం ఆర్ ట్రస్ట్ చైర్మన్ గుడి స్వర్ణ మధుసూదన్ రెడ్డి దంపతులు , బోడుప్పల్ కార్పొరేటర్ పొద్దుటూరు శోభారాణి వెంకటేష్ గుప్తా, రామాంజమ్మ సాయి రెడ్డి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 24,679 మంది రైతులకు 20.19 కోట్లు పెట్టుబడి రాయితీ.

**ఉద్యాన పంటలు నష్టపోయిన 1,349 మంది రైతులకు రూ.101.48 లక్షల పరిహారం. ఏలూరు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్.**




ఏలూరు,మార్చి 06 వాస్తవ తెలంగాణ న్యూస్ : ఏలూరు జిల్లాలో 2023 డిసెంబర్ నెలలో మిచాంగ్ తుపాను కారణంగా పంట నష్టపోయిన 24,679 మంది రైతులకు రూ.20.19 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు.బుధవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వర్చువల్ విధానంలో బటన్ నొక్కి మిచాంగ్ తుపాన్ పంట నష్టపరిహారం నిధులు విడుదల చేశారు.ఏలూరు కలెక్టర్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, చింతలపూడి ఎమ్మెల్యే వి ఆర్ ఎలిజా,వ్యవసాయ శాఖ జెడి షేక్ హాబీబ్ బాషా,ఉద్యాన శాఖ డిడి రామ్మోహన్ రైతులు, తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మెగా చెక్కును లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతు జిల్లాలో 2023 మిచంగ్ తుఫాన్ కు 13,178 హెక్టార్ల విస్తీర్ణం లో పంట నష్టం జరిగిందన్నారు. ఇందుకు గాను ఇన్పుట్ సబ్సిడీ క్రింద జిల్లాలో 24,679 మంది రైతులకు 20.19 కోట్ల పెట్టుబడి రాయితీ ని రైతుల ఖాతాలలో గౌరవ ముఖ్యమంత్రి బటన్ నొక్కి జమ చేసారన్నారు. ఇందులో మిర్చి,అరటి,ఇతర ఉద్యాన పంటలు 1309 ఎకరాల్లో దెబ్బతిన్నగా అందుకు సంబందించి 1,309 మంది రైతులకు రూ.101.48 లక్షలు పెట్టుబడి రాయితిగా అందించబడిందన్నారు. చింతలపూడి నియోజకవర్గంలో 1,879 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్న 3,775 మంది రైతులకు రూ.2.72 కోట్లు, దెందులూరు నియోజకవర్గంలో 2,576హెక్టార్లలో పంటలు దెబ్బతిన్న 3,775 మంది రైతులకు రూ.4.15 కోట్లు,ఏలూరు నియోజకవర్గంలో 248 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్న 402 మంది రైతులకు రూ.42.24 లక్షలు,గోపాల పురం నియోజకవర్గంలోని ద్వారకా తిరుమలలో 84.47 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్న 186 మంది రైతులకు రూ.14.16 లక్షలు, కైకలూరు నియోజకవర్గంలో 2,784 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్న 4,958 మంది రైతులకు రూ.4.73 కోట్లు,పోలవరం నియోజకవర్గంలో 4,037 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్న 6,955 మంది రైతులకు రూ.5.64 కోట్లు,ఉంగుటూరు నియోజకవర్గంలో 356 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్న 586 మంది రైతులకు రూ.57.82 లక్షలు , నూజివీడు నియోజకవర్గంలో 1214 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్న 3,295 మంది రైతులకు రూ.1.86 కోట్లు పెట్టుబడిపెట్టుబడి రాయితీ విడుదల చేయడమైనదన్నారు

# వెలిగొండ ప్రాజెక్టు జాతికి అంకితం

**దశాబ్దాల కల సాకారం- సీఎం జగన్.**

ప్రకాశం /నెల్లూరు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి): వెలిగొండ ప్రాజెక్టుతో దశాబ్ధాల కల నెరవేరిందని, టన్నెల్‌లో జీవించినప్పుడు సంతోషంగా అనిపించిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన వెలిగొండ ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాట్లాడుతూ, అద్భుతమైన ప్రాజెక్ట్ పూర్తి చేసినందుకు ఆనందంగా ప్రదర్శన. మహానేత వైఎస్సార్ వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఆయన కొడుకుగా ఈ ప్రాజెక్ట్ నేను పూర్తి చేయడం గర్వంగా ఉంది. ఇది దేవుడు రాసిన స్క్రిప్ట్. 15.25 లక్షల మంది సమస్యకు పరిష్కారం లభిస్తుంది" అని సీఎం జగన్ అన్నారు. వెలిగొండ ప్రాజెక్టుతో ప్రకాశం, నెల్లూరు, వైఎస్సార్ జిల్లా మెట్ట ప్రాంతాలకు 4 లక్షల 47 వేల ఎకరాలకు



సాగునీరు అందుతుంది" అని సీఎం చెప్పారు

# ఉప్పల్ లో ఘనంగా నారీ శక్తి వందన్.





**– నారీశక్తి వందన్ అభియాన్ మహిళా సాధికారతలో గొప్ప మలుపు: ఎన్వీఎస్ఎస్. ప్రభాకర్**

ఉప్పల్: మార్చి 6( వాస్తవ తెలంగాణ) :దేశంలో మహిళా సాధికారిత, మహిళా శక్తి, వారి ఆర్థిక స్వావలంబనల కోసం అనేకం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నారీశక్తి వందన్ అభియాన్ బిల్లు తెచ్చి మహిళలకు చట్ట సభలలో 33 శాతం రిజర్వేషన్ తెచ్చారు. గడచిన 27 సంవత్సరాల కాలంగా అడుగు కూడా ముందుకుపడని మహిళా బిల్లును తెచ్చిన గొప్ప దార్శనికుడు నరేంద్ర మోడీ అని ఉప్పల్ మాజీ శాసన సభ్యుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ కొనియాడారు. ఉప్పల్ లోని జోషి పబ్లిక్ స్కూల్ లో నారీ శక్తి వందన్ రాష్ట్ర కన్వీనర్ బండారు శైలజ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ దేవసాని బాలచందర్ అధ్యక్షత వహించారు. సుమారు 3 50 మంది మహిళలతో ఈ కార్యక్రమం నిర్వహణ జరిగింది. హబ్సిగూడ కార్పోరేటర్ కొక్కిరేణి చేతన హరీష్, రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ పదేళ్ళ కాలంలో అనేక మహిళా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారు. అందులో బేటి బచావో..బేటీ పడావో, మహిళలకు ముద్రా రుణాలు, కుట్టు మిషన్లు, విశ్వకర్మ యోజన కింద మహిళలకు ప్రత్యేకంగా రూ.3 లక్షల రుణాలు అందిస్తున్నారు. చట్ట సభలలో మహిళల భాగస్వామ్యం కావాలని పైకి చెబుతూ కాంగ్రెస్ పార్టీ ఇరవై ఏడు సంవత్సరాలు మహిళా బిల్లు రాకుండా కుట్రలు చేసింది. కానీ నరేంద్ర మోడీ మహిళా బిల్లు ఆమోదం చేయించి, దేశంలో మహిళలకు రక్షణ అయినా, గౌరవం అయినా, గుర్తింపు అయినా, చట్ట సభలలో సమాన ప్రాతినిధ్యమైనా కల్పించేది బిజేపియే అని నిరూపించారు. ముస్లిం మహిళల జీవితాలను చిదిమేస్తున్న తలాక్ తలాక్ నుంచి కూడా విముక్తి ప్రసాదించిన గొప్ప సంస్కర్త నరేంద్ర మోడీ అని ప్రభాకర్ కొనియాడారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు మహిళా భద్రత బిజేపి హయాంలోనే కల్పించబడిందన్నారు. మహిళా రక్షణ కోసం, వారికి విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలే కాదు, చట్టాలు చేయడంలోనూ వారి భాగస్వామ్యం పెరిగేందుకు మోడీ చేసిన ప్రయత్నం చారిత్రాత్మకం అని ప్రభాకర్ కీర్తించారు. భవిష్యత్తులో మరిన్ని మహిళా సంక్షేమ కార్యక్రమాలు రావాలన్నా, అమలు చేయాలన్నా మహిళా స్వావలంబన కేవలం బిజేపి తోనే సాధ్యమౌతుందని ప్రభాకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండారు శైలజ , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొరిగే కృష్ణ , అనిత పద్మా రెడ్డి , మాధవి , నాగమణి , జ్యోతి , మంజుల వాణి , అపర్ణ గౌడ్ , వీణ , లతా రెడ్డి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమకర్తను ఆదరించండి : ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి





**40 రోజుల్లో ఎన్నికలకు సిద్దంగా ఉండండి**
**జగనన్న ప్రభుత్వంలో ప్రపంచంతో పోటి పడేలా విద్యాబోధన**
**వ్యత్యాసాన్ని గమనించి ఓటు వేయండి**
**అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మేకపాటి**

ఏ ఎస్ పేట ( వాస్తవ తెలంగాణ ప్రతినిధి హరికృష్ణ) రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను రూపకల్పన చేసి అమలు చేసిన సంక్షేమకర్త ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని, ఆయన సంక్షేమ పాలన కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ మళ్లీ ఆదర్శించాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. బుధవారం ఏఎస్ పేట మండలం పొనుగోడు, దూబగుంట గ్రామాలలో విజయీభవయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు.విజయీభవయా-త్రలో భాగంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు ప్రస్తుతం అధికారంలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించడంతో పాటు రానున్న ఎన్నికల్లో మీ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేయాలని ప్రజలను కోరారు. ప్రతి గ్రామాన్నిసంక్షేమాభివృద్ధి దిశగా నడిపేందుకు కోట్లాది రూపాయలు అందచేశారని, పొనుగోడు పంచాయతీకి డిబిటి, నాన్ డిబిటి రూపంలో 1743 మంది లబ్దిదారులకు రూ.6.43 కోట్లు అందచేయడం జరిగిందని అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా అభివృద్ధి పనుల కోసం రూ.12 లక్షలు అందచేయడం జరిగిందని వివరించారు. రెవెన్యూ వ్యవస్థలో సంస్క-రణల ఫలితంగా 105 మంది రైతుల సమస్యలు పరిష్కారమైనట్లు వివరించారు. అదే విధంగా దూబగుంట గ్రామంలో డిబిటి, నాన్ డిబిటి పథకాల కింద 1575 మంది లబ్దిదారులకు రూ.7.31 కోట్లు అందచేశారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.13.5 లక్షలు అందచేయడం జరిగిందని, 90 మంది రైతుల సమస్యలను పరిష్కరించడం జరిగిందని అన్నారు. ఇలా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు సంక్షేమాన్ని అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాటు శ్రమించారని ఆయన వివరించారు. ముఖ్యంగా సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థల ద్వారా ప్రతి సంక్షేమాన్ని ప్రజలకు నేరుగా చేరవేశారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి పాలన కొనసాగించిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని, 40రోజుల్లో మళ్లీ ఎన్నికలు రానున్న త-రుణంలో ప్రతిపక్ష పార్టీని మళ్లీ ఇంటికే పరిమితం చేసేందుకు ప్రజలు సిద్దంగా ఉండాలని ఆయన కోరారు.విద్యా వ్యవస్థలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన సంస్కరణల కారణంగా దేశం మొత్తం మన రాష్ట్రం వైపు చూస్తుందని అన్నారు. ఈ గ్రామాల్లో 54 మంది చిన్నారులకు ట్యాబులు సైతం అందచేశారన్నారు. ఐబీతో ఒప్పందం కుదుర్చుకుని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నట్లు వివరించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆలోచనల నుంచి ఇలాంటి కార్యక్రమాలు వస్తున్నాయని తెలిపారు.2014లో డ్వాక్రా రుణమాఫీ చేస్తామని హామి ఇచ్చి మోసం చేసిన ఘనుడు ప్రతిపక్ష పార్టీ నేత అని గుర్తు చేశారు. మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలకు కల్లబొల్లి మాటలు చెబుతూ ప్రజల వద్దకు వస్తున్నారని, అలంటి వారికి ప్రజలంతా బుద్ది చెప్పాలని, జగనన్న సంక్షేమాన్ని ప్రతి ఒక్కరూ మళ్లీ ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేసుకుందామని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ పేట మండల జడ్పిటిసి పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ ఎంపీపీ పద్మజా రెడ్డి సచివాలయాల మండల కన్వీనర్ పులిమి రమేష్ రెడ్డి ఇంకా అనేకమంది వైసీపీ నాయకులు కార్యకర్తలు, ఆయా గ్రామాల స్థానిక వైసీపీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సొంత జిల్లా రుణం తీర్చుకునే భాగ్యం కలిగింది





**– ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి**
**ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పదికి పది వైఎస్ఆర్సిపి గెలుస్తుంది**
**–వైసీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి**
**సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలే మనల్ని గెలిపిస్తాయి – రూరల్ వైసీపీ అభ్యర్థి ఆదాల**
**నెల్లూరు రూరల్ వైస్సార్సీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం**

నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) : నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి సంబంధించిన వైఎస్ఆర్సిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశం చెముడుగుంటలోని శ్రీడ్స్ ఫంక్షన్ హాల్ లో నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంట్ వై-స్సార్సీపీ ఎంపీ అభ్యర్థి వేణంబాక విజయసాయిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నెల్లూరు వైసీపీ ఎంపీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన తర్వాత తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన విజయసాయిరెడ్డికి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని వైస్సార్సీపీ కార్యకర్తలు నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అపూర్వ స్వాగతం పలికిన నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైస్సార్సీపీ కుటుంబ సభ్యులకు, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి నెల్లూరు ఎంపీ వైసీపీ అభ్యర్థి వేణంబాక విజయసాయిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నెల్లూరు వైసీపీ ఎంపీ అభ్యర్థి వి విజయసాయిరెడ్డికి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులను రూరల్ వైసీపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేరు పేరున పరిచయం చేయడం జరిగింది. ఆత్మీయ సమావేశానికి హాజరైన నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నెల్లూరు లోకసభ వైస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి వేణంబాక విజయసాయిరెడ్డి సమావేశానికి హాజరైన వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్ని సంవత్సరాల తర్వాత తన సొంత జిల్లాకు సేవ చేసే అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం నెల్లూరు పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల శాసన సభ్యులను కలుపుకొని తగిన ప్రణాళిక రూపొందించి ముందుకు వెళతామని నెల్లూరు లోకసభ వైస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి వేణంబాక విజయసాయి-రెడ్డి స్పష్టం చేశారు. జిల్లాలో రెండు సీ పోర్టు ఉన్నాయని, రోడ్డు కనెక్టివిటీ కూడా బాగుందని, అయితే ఎయిర్పోర్టు అవసరం ఉన్న నేపథ్యంలో ఖచ్చితంగా ఎన్నికల తర్వాత జిల్లాకు ఎయిర్ పోర్టును తీసుకురావడం జరుగుతుందని ఎంపీ అభ్యర్థి వీ.విజయసాయి రెడ్డి చెప్పారు. నెల్లూరులో ఇన్నర్ రింగ్ రోడ్డుతో పాటు ఔటర్ రింగ్ రోడ్డు కూడా కచ్చితంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని వైసిపి ఎంపీ అభ్యర్థి వీ.విజయసాయి రెడ్డి తెలిపారు. కచ్చితంగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పదికి పది సీట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలవడమే కాకుండా రాష్ట్రంలో 175 సీట్లు గెలవడం తథ్యమని ఎంపీ అభ్యర్థి వీ.విజయసాయి రెడ్డి జోస్యం చెప్పారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉద్దేశించి రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలే మన గెలుపుకు దోహద పడతాయన్నారు. ప్రస్తుతం నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా మన మధ్య ఉన్న, మన జిల్లా వాసి వేణంబాక విజయసాయిరెడ్డి రావడం జిల్లా ప్రజల అదృష్టమని రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ప్రతి కార్యకర్త, నాయకులు ఒకరికొకరు సమన్వయం చేసుకుంటూ వైస్సార్సీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. 45 రోజులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్ణయించిన వైఎస్ఆర్సిపి అభ్యర్థుల విజయం కోసం కష్టపడి పని చేయండి, ఐదు సంవత్సరాలు పాటు కార్యకర్తల సంక్షేమం కోసం మంచి కార్యక్రమాలు చేపట్టి అందరి అభివృద్ధి కోసం పాటుపడతామని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చేశారు. రానున్న ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి తనను, నెల్లూరు పార్లమెంటు ఎంపీ స్థానం నుంచి విజయ సాయిరెడ్డిని మంచి మెజారిటీతో గెలిపించాలని వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదా ప్రభాకర్ రెడ్డి కోరారు.

ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్, నెల్లూరు నగర ఎమ్మెల్యే డాక్టర్ పోలుబోయిన అనీల్ కుమార్ యాదవ్, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు ఆనం అరుణమ్మ, నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, మాజీ డీసీసీబీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర అబ్కాఫ్ చైర్మన్ కొండూరు అనీల్ బాబు, రాష్ట్ర వైస్సార్సీపీ కార్యదర్శి వైవీ. రామిరెడ్డి, ఏయంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, రూరల్ ఎంపిపి బూడిద విజయ కుమార్, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు పుచ్చలపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా వైస్సార్సీపీ మహిళ అధ్యక్షురాలు మొయిల్లా గౌరీ, జిల్లా వైసీపీ యూత్ అధ్యక్షులు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివసునీల్ రెడ్డి, నెల్లూరు నియోజకవర్గంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కస్టర్స్ అధ్యక్షులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, మహిళా అనుబంధ విభాగాల నాయకులు, నియోజకవర్గం లోని ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీ నాయకులు పార్టీ సీనియర్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు వందలాదిగా పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మేకపాటి దాతృత్వం

**ఇద్దరూ బాధితులకు రూ.70వేలు స్వంత నిధులు అందచేత**

ఏఎస్పేట ( వాస్తవ తెలంగాణ ప్రతినిధి హరికృష్ణ ) క్యాన్సర్ తో కుటుంబ పెద్ద ఇబ్బంది పడుతూ కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిగా





కూడా లేని ఆ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి స్వంత నిధులతో ఆర్థిక సహాయం అందచేసి ఆదుకున్న సంఘటన బుధవారం దూబగుంటలో చోటు చేసుకుంది.విజయీభవయాత్రలో భాగంగా ఏఎస్ పేట మండలం దూబగుంట గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మేకపాటికి గ్రామానికి చెందిన నీలం రమణయ్య అనే వ్యక్తి క్యాన్సర్ తో బాధపడుతున్నారని, వారి కుటుంబ పరిస్థితి కూడా సరిగా లేదని స్థానిక ప్రజాప్రతినిధులు తెలిపారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మేకపాటి రూ.50వేలను రమణయ్యకు అందచేసి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. అదే విధంగా దూబగుంట ఎస్సీ కాలనీలో పర్యటన సమయంలో చెంచల వెంగమ్మ అనే మహిళ నరాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతుందని తెలుసుకున్న ఎమ్మెల్యే మేకపాటి రూ.20వేలు స్వంత నిధులను అందచేసి వైద్య ఖర్చుల కోసం ఉంచుకోవాలని, ప్రభుత్వపరంగా పించను మంజూరు చేయించేలా చూస్తామని వారికి ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి తెలిపారు.

# మల్లెంకొండేశ్వరస్వామి బ్రహ్మోత్సవానికి ఎస్.ఐ విశ్వనాథ్ రెడ్డి ని ఆహ్వానించిన ఆలయ ధర్మకర్త జనార్ధన్

మర్రిపాడు (ప్రభాకర్ మేకల//వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) : మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని మర్రిపాడు మండలం పడమటి నాయుడుపల్లి గ్రామంలో ఈ నెల 8 వ తేదీన జరగనున్న శ్రీశ్రీ మల్లెంకొండేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవానికి మహాశివరాత్రి 33వ బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను స్థానిక రక్షణ వలయంలో సబ్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ రెడ్డి కి ఇచ్చి ఆలయ ధర్మకర్త జనార్ధన్ ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ విశ్వనాథ్ రెడ్డి ని దుశ్శాలువతో ఆత్మీయంగా సత్కరించారు. శ్రీశ్రీ మల్లెంకొండేశ్వర-స్వామి ఆలయం నందు మహాశివరాత్రి రోజు శ్రీ శోభకృత్నామ సంవత్సర మాఘమాస బహుళ త్రయోదశి శుక్రవారం నాడు మహాశివరాత్రి సందర్భముగా ఉదయం 6-00 గం ||ల నుండి 10-00 వరకు జరుగు పార్వతి పర్వమేశ్వర్లు కల్యాణ మహోత్సవ ములో



పాల్గొనాలని ధర్మకర్త కోరారు.అందుకు తమ సమ్మతిని తెలియజేయడంతో ఎస్.ఐ విశ్వనాథ్ రెడ్డి కి మల్లెంకొండేశ్వర ఆలయ ధర్మకర్త జనార్ధన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## మన గూడూరు - మన సునీల్ పాట ఆవిష్కరణ పాటను ఆవిష్కరిస్తున్న దృశ్యం

గూడూరు, వాస్తవ తెలంగాణ : తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ గెలుపును ఆకాంక్షిస్తూ కవి రాజు మురళీమోహన్ రాజు రచించిన గేయం బుధవారం గూడూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మన గూడూరు – మన సునీల్ వీడియో సాంగ్ ను పాశిం సునీల్ కుమార్ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా పాశం సునీల్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో, గూడూరు ప్రజల అండదండలతో నిత్యం ప్రజా సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని కోరారు. రచయిత మురళీమోహన్ రాజు మాట్లాడుతూ పదవిలో ఉన్నా లేకున్నా గూడూరు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే సునీలన్న సేవలు గూడూరు ప్రజానీకానికి అవసరమని వివరించారు. ఈకార్యక్రమంలో తెలుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరీముల్లా, టిడిపి పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి నెలిబల్లి భాస్కర్ రెడ్డి, పార్లమెంట్ అధికార ప్రతినిధి బిల్లు



చెంచు రామయ్య, పట్టపు మురళి, మైనారిటీ నాయకులు షేక్ జహంగీర్, టీఎన్ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు అసనాపురం వెంకటేష్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# శివరాత్రి కి ప్రత్యేక బస్సులు

### ఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో ఆర్టీసీ కార్యాలయంలో బుధవారం ఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఖేడ్ పరిసర ప్రాంతాల భక్తుల సౌకర్యార్థం మహాశివరాత్రి సందర్భంగా నారాయణఖేడ్ డిపో నుండి ఏడుపాయల,కోప్పల్, వరకు ప్రత్యేక బస్సులు నడపబడునని డిపో మేనేజర్ మల్లేషయ్య తెలిపారు.అనంతరం అయన మాట్లాడుతూ.... 17 బస్సులు జూబ్లీ హిల్స్ బస్టాండ్ నుండి ఏడు-పాయలకు 17 బస్సులు బోడమట్పల్లి నుండి ఏడుపా-యల వరకు 8 బస్సులు , శంకర్ పేట్ నుండి కొప్పల్లి జారకు 5 బస్సులు మార్చి ఏడో తేదీ నుండి 10వ తేదీ వరకు ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక బస్సులు నడపబడుతాయి కాబట్టి ఇట్టి అవకాశాన్ని ఖేఢ పరిసర ప్రాంతాల ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.



# గ్రామ ప్రజల నీటి కొరత తీర్చండి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

కూసుమంచి వాస్తవ తెలంగాణ : తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి ఆదేశాల మేరకు పాలేరు రిజర్వాయర్ లో నీరు అడుగంటటంతో కూసుమంచి మండల కేంద్రానికి రెండు మూడు రోజులకు మాత్రమే సరిపడా నీరు ఉండటంతో మండల కేంద్ర ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా ఉండాలని ప్రత్యామ్నాయంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నందు ఉన్న బోర్ల ద్వారా గ్రామపంచాయతీ కాంప్లెక్స్ వెనక ఉన్న వాటర్ ట్యాంకు అలాగే స్థానిక జేవిఆర్ కాలేజీ పక్కన మంద వీరబాబు వ్యవసాయ బావి ద్వారా డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు అలాగే నేలకొండపల్లి రోడ్డులో గల %=ూ% వాటర్ ప్లాంట్ బోరు ద్వారా %వీ=ూ% ఆఫీస్ లో గల వాటర్ ట్యాంకుకు అలాగే శివాలయం రోడ్డులో గల వాటర్ ట్యాంకు పక్కనున్న నెల్లూరి బసవయ్య గారి వ్యవసాయ బావి ద్వారా కూసుమంచి మండల కేంద్రంలో గల ఓవర్ హెడ్ ట్యాంకులు నింపి అ ట్యాంకుల ద్వారా కూసుమంచి గ్రామ ప్రజలకు నీరు అందించాలని ఈరోజు ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ సత్య ప్రసాద్ గారు కూసుమంచి ఎంపీటీసీ సభ్యులు మాదాసు ఉపేందర్ గారు %=ఔ జుజు, ఙజు, వీూ% రామచంద్రరావు కూసుమంచి పాలేరు పంచాయతీ కార్యదర్శులు శంకర్, నరేష్ పుల్లారెడ్డి తదితరులు పరిశీలించారు.



# మానూర్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన

### ఖేఢ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం కేంద్రంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం మరియు అంగన్వాడీ కేంద్రం నూతనగా నిర్మించి ప్రజల అవసరల నిమిత్తం అందుభాటు లోకి తెచ్చి ప్రారంభించిన నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు.అనంతరం కార్యక్రమం లో పాల్గొని మండలం ప్రజలకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండలం అధ్యక్షులు జయశ్రీ మోహన్ రెడ్డి. ఎంపీటీసీ సిద్ద రెడ్డి.దీంగబెర్ రెడ్డి. శేరి రాజు.మాజీ సర్పంచ్ లు మండల పార్టీ అధ్యక్షులు. అశోక్. వైద్య అధికారి నర్సింగ్ చౌహన్.నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### డిఎంహెచ్ వొ డాక్టర్ కోట చలం

సూర్యాపేట టౌన్, బుధవారము 06(వాస్తవ తెలంగాణ న్యూస్ ): ఆసుపత్రి కి వచ్చే పేషెంట్ లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోట చలం అన్నారు. బుధవారం నాడు విద్యానగర్ లోని పాత జననీ డయాగ్నస్టిక్ సెంటర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన వినూత్న న్యూరో అండ్ గ్యాస్ట్రో హాస్పిటల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా మెడికల్ హబ్ గా మారిందని, హైదరాబాదు కు వెళ్లవలసిన అవసరం లేకుండానే సూర్యాపేట లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లు ప్రారంభం కావడం ఇక్కడ ప్రజలకు ఉపయోగకరంగా వుంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రములోని వివిధ జిల్లాల నుండి వైద్యులు సూర్యాపేట కు వచ్చి ఆసుపత్రులు ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు. ఎన్నో ఆసుపత్రులు వున్నప్పటికి కొందరు వైద్యులు ప్రజల ఆదరాభిమానాలు పొంది, మంచి పేరు సంపాదించారని ఆయన అన్నారు. ఆధునిక జీవన విధానం మూలంగా ప్రజలు వివిధ రకాల జబ్బుల బారిన పడుతున్నారని, శారీరక శ్రమ, వ్యాయామం, మంచి ఆహారపు అలవాట్ల ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ ఆనంద్, డాక్టర్ మీలా సందీప్ , ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రిజ్వాన్, డాక్టర్ ఉదయ్, నిర్వాహకులు నగేష్, మధుకర్, సిబ్బంది పాల్గొన్నారు.




# ఉచితంగా ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరించాలని జిహెచ్ఎంసి వద్ద మల్కాజ్గిరి ఎమ్మెల్యే ధర్నా



వాస్తవ తెలంగాణ న్యూస్/అల్వాల్, (జిహెచ్ఎంసి): మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పంతం నెగ్గించుకున్నారు.బుధవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఉచితంగా ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరించాలని అల్వాల్ మున్సిపల్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ధర్నా నిర్వహించారు.అదే సమయంలో అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి వాహనం మున్సిపల్ కార్యాలయంలోకి ప్రవేశించకుండా అడ్డుకున్నారు. డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తన వాహనంలో నుంచి దిగకుండా కార్ లో కూర్చొని స్థానిక ఎమ్మెల్యేని కలవడం లేదని బిఆర్ఎస్ కార్యకర్తలు వాగ్వాదం పెట్టుకున్నారు. అధికార పార్టీ నాయకులకే డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పనిచేస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. దీంతో కాసేపు బిఆర్ఎస్ కార్యకర్తలకు కమిషనర్ కు మధ్య మాటా మాట పెరగడంతో ఒక్కసారిగా అక్కడ ఉధృత వాతావరణం నెలకొంది. స్థానిక ఎమ్మెల్యేని కలిసిన తర్వాతనే కార్యాలయంలోకి అనుమతిస్తామని బిఆర్ఎస్ నాయకులు పట్టుబట్టి కూర్చోడంతో చేసేదేమీ లేక డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి వాహనం దిగి ఎమ్మెల్యే మర్రా శేఖర్ రెడ్డిని కలిశారు. అనంతరం ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ఉచితంగా అమలు చేయాలని వినతిపత్రం మర్రి రాజశేఖర్ రెడ్డి డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి అందజేశా-రు.దీంతో గొడవ సర్దుమనిగింది.అనంతరం డిప్యూటీ కమిషనర్ మున్సిపల్ కార్యాలయంలోకి వెళ్ళారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఎగ్జామ్ డ్యూటీ లోనే గుండె పోటు తో మృతి

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మర్రిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫిజిక్స్ అధ్యాపకులు కమల్ సార్ గారు గుండెపోటుతో మృతి.బుదవారం ఉదయం ఉదయగిరి ఇంటర్మీడియట్ ఎగ్జామ్ డ్యూటీలోనే గుండెపోటు మృతి ఎంతో నిబద్ధత కలిగి అధ్యాపకులతో ఎంతో ఆప్యాయంగా మెలిగే కమల్ సార్ తీరం లోకాలకు వెళ్ళడం ఎంతో బాధాకరం నిబద్ధతగల అధ్యాపకుడు కమల్ సార్ చిన్న వయసులోనే అకాల మరణం పొందడం కావడం చాలా బాధాకరం. మృతుని వివరాలు ఇంకా



# పేదలకు అన్యాయం చేసిన ఎమ్మెల్యే జగదీశ రెడ్డి రాజీనామా చేయాలి.

– సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్

సూర్యాపేట టౌన్, బుధవారం 06( వాస్తవ తెలంగాణ న్యూస్) : నిలువ నీడలేని నిరుపేదలు గుడిసెలు వేసుకున్న స్థలాన్ని రెడ్డి కమ్యూనిటీ హాలుకు రాసి ఇచ్చిన సూర్యాపేట శాసనసభ్యులు మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ డిమాండ్ చేశారు.ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్ లో జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి సూర్యాపేట జిల్లా చివ్వేముల మండలం కుడకుడ శివారు ప్రాంతం సర్వేనెంబర్ 126 ప్రభుత్వ భూమిలో పేదలు గత ఐదు సంవత్సరాల నుండి అనేకమార్లు గుడిసెలు వేసి,అప్పటి మంత్రి జగదీశ్వర్ రెడ్డి గారికి, కలెక్టర్ గారికి అనేకసార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అన్నారు. 2022 అక్టోబర్లో పేదలు గుడిసెలు వేస్తే అప్పటి అదనపు కలెక్టర్ హేమంత్ పాటిల్ ఎంక్వయిరీ పెట్టి అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని చూస్తే జగదీశ్వర్ రెడ్డి అనుచరులు మరియు కొంతమంది వామపక్ష నాయకులు కొంత మందిని పేదలు వేసిన గుడిసెల మీదికి పంపించి గొడవలు సృష్టించి మా కార్యకర్తల పైన, నాయకుల పైన దాడులు చేయించారు అన్నారు. ఇదే విషయమై మా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని కలిస్తే అది నాకు తెలియకుండా జరిగింది ఎట్టి పరిస్థితిలో పేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చి న్యాయం చేస్తానని హామీ ఇచ్చాడు అన్నారు. కానీ ఇచ్చిన హామీని మర్చిపోయి జగదీశ్వర్ రెడ్డి పేదల గుడిసెలు వేసిన భూమిని రెడ్డి కమ్యూనిటీ హాల్ కు కేటాయించడం తన అహంకారానికి నిదర్శనమని అన్నారు. పేదలకు చెందాల్సిన ప్రభుత్వ భూమిని తన అగ్రకుల అహంకారంతోటి తన సామాజిక వర్గం అయిన రెడ్డిలకు కేటాయించడాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. పేదలకు అన్యాయం చేసిన జగదీశ్ రెడ్డి తక్షణమే రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. లేనియెడల మా పార్టీ ఆధ్వర్యంలో తను రాజీనామా చేసేంతవరకు ఎమ్మెల్యే కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడుతూ పెద్ద ఎత్తున పోరాటలు నిర్వహిస్తామని హెచ్చరించారు. పేద ప్రజల పక్షాన జరిగే పోరాటాలకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక ,పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,పార్టీ డివిజన్ నాయకులు ఎస్కే.సయ్యద్ , ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి వాజిద్, జిల్లా కమిటీ సభ్యులు చిత్తలూరు లింగయ్య, పుప్పాల అంజయ్య, పివైఎల్ జిల్లా నాయకులు




# సిర్గాపూర్ మండలం కేంద్రం రైతు వేడుకలో రైతు నేస్తం ప్రోగ్రాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి రివ్యూ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ అధికారులతో మరియు ఖేఢ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో సిర్గాపూర్ మండలం కేంద్రం లో రైతు వేదికలో రైతు నేస్తం ప్రోగ్రాంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచన మేరకు జిల్లా ఏడి నూతన కుమార్. హార్టికల్చర్ ఆఫీసర్ సమత మరియు నియోజకవర్గం వ్యవసాయ అధికారులు కలిసి రివ్యూ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనలు సలహాలు వీక్షించడం జరిగింది.ఐనంతరం ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ...మాట్లాడుతు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది అని పేద ప్రజల కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని గృహలక్ష్మి గాని ఉచిత కరెంట్ రైతు రుణమాఫీ. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గాని రాజీవ్ ఆరోగ్యశ్రీలో పది లక్షల వరకు బీమా వర్తిస్తుందని వారు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలోనే ఇవన్నీ అమలు చేస్తామని కచ్చితంగా ఇచ్చిన 6 గ్యారంటీలను హామీ నెరవేరుస్తామని వారు తెలియజేశారు. మండలం కు పార్టీలకతీతంగా ప్రతి పేదలకు ప్రభుత్వం పథకాలు అందించడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడి నూతన కుమార్. ఆర్టికల్చర్ ఆఫీసర్ సమత.ఎంపీటీసీ పిరప్ప. మాజీ సర్పంచ్ స్వప్న శంకరయ్య స్వామి. మండల పార్టీ అధ్యక్షులు మనిష్ పాటిల్. మహేశ్వర్ సెట్. రైతు సమన్వయ మాజీ అధ్యక్షులు కృష్ణమూర్తి.మహిపాల్ రెడ్డి ఎంపీపీ. శ్రీనివాస్ రావ్ . జైరాజ్ మాజీ సర్పంచ్.. అధికారులు. %ూజూశ్రీ% అధికారి వెంకటేశ్వర్లు. నియోజకవర్గం వ్యవసాయ అధికారులు ఆర్టికల్చర్ ఆఫీసర్లు అధికారులు .నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ప్రతి విద్యార్థి విద్యార్థులు రేపటి పౌరులు





### ఖేఢ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మండలం కేంద్రం సాయిబాబా ఫంక్షన్ హాల్ లో బుధవారం బంజారా ఎంప్లాయిస్ సంగం ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థి విద్యార్థులకు ప్రోత్సహంకంగా మెటీరియల్ అందించిన కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి చేతుల పదవ తరగతి విద్యార్థి విద్యార్థులకు బంజారా ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రోత్సాహకంగా ప్యాడ్లు పెన్నులు అందించి విద్యార్థిని విద్యార్థులకు అందజేయడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ...ఉన్నత శిఖరాలకు చేరాలని లో 100% ఉత్తీర్ణత సాధించాలని వారు విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర కార్యదర్శి గుండు లక్ష్మణ్. దేవి సింగ్.పొమ్యా నాయక్. విశ్వనాథం.మన్మధ కిషోర్. శంకర్. భగవాన్ దాస్. నెహ్రూ నాయక్ .సంజీవరెడ్డి. లక్ష్మణ్ రావ్. ఎంపీపీ తనయుడు రమేష్ చౌహాన్

# ఖేడ్ ఆర్టీసీ బస్టాండ్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఖేఢ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో మంగల్ పేట్ ఆర్టీసీ బస్టాండ్ లో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఖేఢ్ ఆర్టీసీ మహిళ ఉద్యోగస్తులకు శాలువాతో సన్మానంచి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్డీవో సూపర్నెంట్. శ్రీమతి రామలక్ష్మి అంగన్వాడి సూపర్వైజర్ శ్రీమతి పుష్ప పటేల్ గారు. గాయత్రి. జెసిల మేడం. ఆర్టీసీ మహిళా కండక్టర్లు. సంగీత. జనాభాయ్. యమునా. శోభ రాణి.తదితరులు పాల్గొన్నారు.ఆర్టిసి ఉద్యోగస్తులు.ఎస్ టి ఐ నందులాల్.కంట్రోల్. అంజన్న పాండు. నెహ్రూ. రాధాకృష్ణ. సాయిలు.అనిల్, ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగస్తులు, ఆర్టీసీ బృందం తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఓబీసీనాయకుడు బోయిన వేణు



కూసుమంచి వాస్తవ తెలంగాణ : ఈరోజు గువ్వల గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు పాలడుగు అప్పారావు విజయ దంపతుల చిన్న కుమారుడైన పవన్ కుమార్ లక్ష్మీప్రసన్న ఖమ్మంలోని శ్రీనివాస్ నగర్ బృందావన్ గార్డెన్స్ నందు ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న ఓ బి సి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోయిన వేణు ఎస్సీ సెల్ పాలేరు డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సూరేపల్లి రవి మరియు నేలకొండపల్లి సొసైటీ డైరెక్టర్ తీగ రమణయ్య గారు పాల్గొన్నారు

# వ్యవసాయ భూమిలో గంజాయి సాగు చేస్తున్నరైతు

కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :ఈ ఉదయం సైబరాబాద్ ఎస్ ఓ టి రాజేంద్రనగర్ బృందం శంకర్ పల్లి పరిధి లోని రావులపల్లి కలాన్ గ్రామంలో సుధీర్ అనే రైతు తన వ్యవసాయ భూమిలో వందల సంఖ్య లో గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు గుర్తించింది పట్టుకోవడం జరిగింది. కేసు ని %జుఇఎంవ% పోలీస్ దర్యాప్తు చేస్తూఇన్నారు రైతు వివరాలు హరిజన సుధీర్ 50 సంవత్సరాలు, %ూఎఎ%: వ్యవసాయం, రావులపల్లి కలాన్ గ్రామం, శంకర్‌పల్లి మండలం. రంగారెడ్డి జిల్లా.



# మోడీ ప్రభుత్వంపై మహిళలు చాలా సంతోషంగా ఉన్నారు
## రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు బొక్కా నరసింహారెడ్డి

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :మహాలింగాపురం గ్రామంలో శక్తి వందన్ అభినందన్ కార్యక్రమంలో భాగంగా మహిళా స్వయం సహాయక ఎస్జీవో ల సంపర్క అభియాన్ వర్చువల్ మీటింగ్ లో నిర్వహించారు దీనిలో భాగంగా రంగారెడ్డి జిల బీజేపీ అధ్యక్షుడు బొక్క నర్సింహ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మహిళలను ఉదేశించి మాట్లాడుతూ...మోడీ ప్రభుత్వం పై మహిళలు చాలా సంతోషంగా ఉన్నారని చెప్పుకొచ్చారు, వచ్చే ఎన్నికల్లో బీజేపీ ని భారీ మెజారిటీ తో బీజేపీ ని గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. మాజీ శాసన సభ్యులు కెఎస్ రత్నం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి, చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ ప్రతాపరెడ్డి, శంకరపల్లి బీజేపీ మండల అధ్యక్షులు బసగాళ్ల రాములు గౌడ్, శంకరపల్లి మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు బీర్ల సురేష్, ప్రధాన కార్యదర్శి ఏరోళ్ల రాజకుమార్, మోరంగపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాజేందర్ సింగ్, సీనియర్ నాయకులు ప్రభాకరరెడ్డి, ఏ.



నర్సింహారెడ్డి, ఎన్.నర్సింహారెడ్డి, కిష్ట రెడ్డి, వెంకట్ రెడ్డి, నందు, రామకృష్ణారెడ్డి, మధుమోహన్ రెడ్డి గుండ్ర పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ పై నెగ్గిన అవిశ్వాసం



**10మంది కౌన్సిలర్ల తో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్సీ రాఘోత్తం రెడ్డి.**

**కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనంద సంబురాలు**

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : రెండు నెలలుగా తీవ్ర ఉత్కంఠ మధ్య కొనసాగిన తూప్రాన్ మున్సిపల్ అవిశ్వాసం నేడు నెగ్గింది 11మంది సభ్యుల ఓటుతో మున్సిపల్ చైర్మన్ ను చివరికి గద్దె దించారు.బుధవారం నాడు కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో జయచంద్ర రెడ్డి మున్సిపల్ కార్యాలయం లో అవిశ్వాస తీర్మానం ఏర్పాటు చేయగా కోరం కి సరిపడా సభ్యులు హాజరు అయి అవిశ్వాసానికి చేతులు లేపడం తో అవిశ్వాసం నెగ్గినట్టుగా ధృవీకరించారు, తూప్రాన్ మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ నందాల శ్రీనివాస్ పదవి బాధ్యతలు చేపట్టారు, కాంగ్రెస్ నాయకుల సంబురాలు తూప్రాన్ మున్సిపల్ పీఠం కైవసం చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అధ్వర్యంలో పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి టపాసులు కాల్చి జై కాంగ్రెస్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సంబురాలు చేసుకుంటున్నారు. చిట్కుల మహిపాల్ రెడ్డి, పిఎసిఏ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, మన్నే ధర్మేందర్ , గడ్డి వెంకటేశ్ యాదవ్, కావేరి భగవాన్ రెడ్డి ,వెంకటాపూర్ శ్రీకాంత్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఎల్ఆర్ఎస్ పై నిరసన మరియు ధర్నా నిర్వహించినా వంటేరు ప్రతాప్ రెడ్డి.

గజ్వేల్ వాస్తవ తెలంగాణ న్యూస్ : సిద్దిపేట జిల్లా గజ్వేల్ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పేరుతో తెలంగాణ ప్రజలకు అధిక బారాన్ని మోపడాన్ని నిరసిస్తూ గజ్వేల్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో వంటేరు ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన నిరసన మరియు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి మాట్లాడుతు... కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఉచితంగా ఇవ్వాలని బిఆర్ఎస్ ప్రభుత్వా పై మాట్లాడారు.ఈ రోజూ మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలపై మోయలేని భారం తొ ఎల్ఆర్ఎస్ పేరుతో వసూళ్లకు పాల్పడుతోంది. ఆరోజు అన్నట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా ఎల్ఆర్ఎస్ ఇచ్చిదాక ప్రజల తరుపున పోరాడుతామని ప్రతాప్ రెడ్డి అన్నారు.ఈ



కార్యక్రమం గజ్వేల్, నియోజక వర్గా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నరు.

# చిట్టీల పేరుతొ ఘరానా మోసం

**సుమారు 30 కోట్ల రూపాయలు వసూల్**

**కుటుంబ సభ్యులతో పరారి**

న్యాయం చేయాలని తూప్రాన్ పోలీస్ స్టేషన్ కి తరలిన బాధితులు తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ పట్టణంలో చిట్టిల పేరుతో, అధిక వడ్డీ చెల్లిస్తానని వ్యాపారం నిర్వహిస్తున్న బిజిలిపురం యాదగిరి అనే వ్యక్తి భార్య జ్యోతి ఇద్దరు పిల్లలతో కలిసి అకస్మాత్తుగా కనిపియకపోవడంతో బుధవారం తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అదృశ్యమైన వ్యక్తి అనగా బిజిలిపురం యాదగిరి తూప్రాన్ పట్టణంలో చిట్టీల వ్యాపారిగా జీవనం కొనసాగి-స్తున్నాడు. ఆయనను నమ్ముకున్న చాలామంది చిట్టీలు వేయడంతో భారీ మొత్తంలో డబ్బులు వసూల్ చేసి గుట్టు చప్పుడు కాకుండా యాదగిరి భార్య పిల్లలతో పరారి అయ్యాడు.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం 35 కోట్ల వరకు అంచనా వేస్తున్నారు. దీనితో కంగుతిన్న బాధితులు తూప్రాన్ పోలీస్ స్టేషన్ కి పెద్ద ఎత్తున తరలివెళ్లి న్యాయం చేయాలంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిన్న మిస్సింగ్ కేసుగా నమోదైన వ్యాపారి ఘరానా మోసం ఆలస్యంగా




నేడు వెలుగులోకి రావడంతో తూప్రాన్ చుట్టుపక్కల పరిసర గ్రామాల ప్రజలు కంగు తిన్నారు. ఇంకా పూర్తిస్థాయిలో ఎంత మంది బాధితులు ఉన్నారు. ఇంకా ఎంత మొత్తంలో డబ్బులు వసులు చేసాడు అనేది విచారణ లో తెలుతుంది. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని మంత్రికి ఆహ్వానం



పటాన్‌చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని ఈ నెల 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ భ్రమరంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో జాతర ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి కాంగ్రెస్ పార్టీ పటాన్చెరు నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను కలిసి ఉత్సవాల్లో పాల్గొనాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# నూతన రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి

కొల్చారం వాస్తవ తెలంగాణ న్యూస్:మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లిలోని ఏడుపాయల టీ జంక్షన్ వద్ద నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి బుధవారం హర్షిత ఫ్యామిలీ రెస్టారెంట్, జై దుర్గా భవాని ఫుడ్ కోర్ట్, జెడిబి చికెన్ సెంటర్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏడుపాయల వన దుర్గ భవాని దేవస్థానానికి పోతనశెట్టిపల్లి మీదుగా నూతన బ్రిడ్జిలు ఏర్పడినప్పటి నుండి పోతంశెట్టిపల్లి గ్రామం నూతన శోభను సంతరించుకుందన్నారు. గ్రామం దినదినాభివృద్ధి చెందుతూ ప్రధాన రహదారి పై గల టీ జంక్షన్ నుండి దారి పొడవునా పలు వ్యాపార సముదాయాలు వెలవడం శుభసూచకమన్నారు. ఈ వ్యాపార సముదాయాల వలన మండల ప్రజలకు ఉపాధి అవకాశాలు లభించడంతోపాటు, అనేక ప్రాంతాల నుండి దేవస్థానానికి తరలివచ్చే భక్తుల అవసరాలు తీరుతాయి అన్నారు. మరో రెండు రోజుల్లో ప్రారంభమవునున్న ఏడుపాయల జాతర దృశ్య దుకాణ సముదాయాల ప్రాంగణాలలో, దేవాలయానికి వెళ్లే దారి పొడవునా పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి తో పాటు గ్రంథాలయాల చైర్మన్ చంద్ర గౌడ్, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్ అహ్మద్, హర్షిత



ఫ్యామిలీ రెస్టారెంట్ యజమానులు హరీష్, రాజకుమార్, గజినీ వెంకట్ గౌడ్, జై దుర్గా భవాని ఫుడ్ కోర్ట్ యజమాని రవీందర్, జెడిపి చికెన్ సెంటర్ యజమాని పశుపతి, ఎంపీపీ మంజులా కాశీనాథ్, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గౌరీశంకర్, ఎడపాయల చైర్మన్ బాలా గౌడ్, డైరెక్టర్లు యాదగౌడ్, బాగ రెడ్డి, నాయకులు చిట్యాల యాదయ్య, ముత్యం ప్రవీణ్ కుమార్, కరెంటు రాజా గౌడ్, నాగూరి మనోహర్, పాంద్ర వెంకటేశం, దొడ్ల ఆంజనేయులు, సోమ నర్సింలు, మన్నే అనిల్ తలారి దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం మహిళల హక్కులకే పోరాటం చేయాలి

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: అంతర్జాతీయ శ్రామిక మహిళా హక్కుల పోరాట దినాన్ని పురస్కరించుకొని ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) పెద్దపెల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో సదస్సును నిర్వహించడం జరిగింది ఈ సదస్సును ఉద్దేశించి పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కే జ్యోతి, సీ పీ ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఐ కృష్ణ లు మాట్లాడుతూ మనవాద బ్రాహ్మణయ మతోన్మాదం. మహిళల నిర్ణయాధికారాన్ని కాలరాచే పితృస్వామ్య భావజాలాన్ని బలోపేతం చేసే మోడీ మహిళా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మహిళలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజాతంత్ర భారతావనిలో మహిళలు సంపూర్ణమైన రాజకీయ హార్దిక స్వయం నిర్ణయాధికారాన్ని సాధించ లేక పోయారని అన్నారు. మన దేశంలో మహిళా రైతులు పంటలు పండిస్తున్నారని వారు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధరలు లేక మహిళా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. మహిళ హక్కుల రక్షణకై నిలబడాలని పితృస్వామ్య భావజాలానికి వ్యతిరేకంగా పోరాడుదామని పిలుపునిచ్చారు. జిల్లా నాయకురాలు ఈ మంగ అధ్యక్షతన జరిగిన ఈ మహిళ సదస్సులో డి బుచ్చమ్మ, కే అమృత, కవిత, శారద,




కళ్యాణి, పద్మ, లింగంపల్లి పద్మ, బెక్కం శంకరమ్మ,ఈ దునూరి పుష్పలత, శివరంజని, పద్మ, ఎం శంకరమ్మ, అమృతమ్మ,రూపశ్రీ లతో పాటు ఐఎఫ్టియు -సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ఈ నరేష్, బి అశోక్, కొల్లూరి మల్లేష్, మేరుగు చంద్రయ్య,ఎం దు-ర్గయ్య, బి బుచ్చయ్య లతో పాటు 50 మంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్ ఠాకూర్ సేవ సమితి ఆధ్వర్యంలో కార్పొరేటర్ సనా ఫాకురోద్దీన్ కి సన్మానం

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: రామగుండం నగరపాలక కార్పొరేటర్ సనా పక్రుద్దిన్ ని రాష్ట్ర ప్రభుత్వ అనుబంధ "తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ సభ్యురాలు గా" నియామిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ నియామకానికి సహకరించిన రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ కి ధన్యవాదాలు తెలిపిన సనా పక్రుద్ధిన్. ఎం ఎస్ ఠాకూర్ సెవా సమితి ఆధ్వర్యంలో సనా పక్రుద్ధిన్ కు పూలమాల శాలువలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన అస్రఫ్,వారి బృందం



# సింగరేణి అభివృద్ధిలో అధికారులది కీలక పాత్ర

**కార్మికులను చైతన్యపర్చండి ఎండి ఎన్. బలరామ్ పిలుపు**

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: సింగరేణి సంస్థ అభివృద్ధిలో కార్మికులతో పాటు అధికారులది అత్యంత కీలకమైన పాత్రని, సంస్థ స్థితిగతులను కార్మికులకు వివరిస్తూ సంస్థ పురోభివృద్ధికి మరింత



అంకితభావంతో పని చేయాలని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండి ఎన్.బలరామ్ అధికారులను కోరారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో బుధవారం ఉదయం తనతో సమావేశమైన సింగరేణి వ్యాప్త అధికారుల సంఘం (కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) నాయకులతో ఆయన మాట్లాడారు. నేటి పోటీ మార్కెట్లో సింగరేణి సంస్థ నిలదొక్కుకోవాలంటే ఉత్పాదకత మరింత పెరగాలని, దీనికోసం ప్రతి అధికారి, కార్మికుడు పూర్తి పని గంటలు సద్వినియోగం చేయాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా అధికారులు ఉద్యోగులను చైతన్య పరుస్తూ ముందుకు నడపాలన్నారు, ఈ సందర్భంగా ఆయన కంపెనీ ఉత్పత్తి వ్యయం, బొగ్గు అమ్మకం, ప్రస-్తుతం కంపెనీ ఎదుర్కొంటున్న ఆర్థిక పరిస్థితులు వంటివి కూలకషం గా వివరించారు. సంస్థను అభివృద్ధి పథంలో నడపాలంటే ఇంకా చేపట్టాల్సిన నిర్మాణాత్మక చర్యలు సూచించాలని ఆయన అధికారులు కోరారు. కంపెనీకి సంబంధించిన అన్ని విషయాలు ప్రతి కార్మికుడికి తెలియాలన్న ఉద్దేశంతో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ లను ఏర్పాటు చేసి ప్రతి గని కి పంపిస్తున్నామని, వీటిని మరింత విస్తృత పరచాల్సిన అవసరం ఉందన్నారు.కంపెనీని లాభదాయకంగా నడిపిస్తే కార్మికులతో పాటు అధికారులకు కూడా తగిన విధంగా ప్రోత్సాహకాలు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అధికారుల సంఘం నూతన అధ్యక్షులు శ్రీ లక్ష్మీపతి గౌడ్, జనరల్ సెక్రెటరీ శ్రీ పెద్దినరసింహులు శ్రీ సారధ్యంలో 12 ఏరియాలో అధికారుల సంఘం కమిటీల నాయకులు చైర్మన్ ను ఘనంగా సన్మానించారు.సింగరేణి స్థాయి అధికారుల సంఘం ఉపాధ్యక్షులు పొనుగోటి శ్రీనివాస్, పి రాజీవ్ కుమార్, సహాయ కార్యదర్శులు ఆర్ కిరణ్ రాజ్ కుమార్, సిహెచ్ రాజగోపాల్, కోశాధికారి ఇ .నరేష్, సహాయ కార్యదర్శి బి.రాజగోపాల్ అన్ని ఏరియాలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

# రామగుండం కార్పోరేషన్ కార్యాలయం ఎదుట బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకుల ధర్నా

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: ఎన్నికలకు ముందు ఎల్.ఆర్.ఎస్ భూముల క్రమబద్ధీకరణ, తదితర ఉచిత హామీలు ఇచ్చి మాట మార్చిన కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిరసనగా బీ.ఆర్.ఎస్ పార్టీ పిలుపు మేరకు రామగుండం శాసనసభ్యులు బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అదేశాల మేరకు బుధవారం బీ.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు రామగుండం కార్పోరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు మాట్లాడుతూ... ఎన్నికలకు ముందు ఎల్.ఆర్.ఎస్ భూముల క్రమబద్ధీకరణ, తదితర ఉచిత హామీలు ఇచ్చి మాట ఇచ్చి అధికారంలోకి వచ్చాకా మాట మార్చప్రజలను మభ్యపెడుతుందన్నారు.సామాన్య ప్రజలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలను సత్వరమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్పొరేషన్ కమిషనర్ శ్రీకాంత్ కు పార్టీ శ్రేణులు వినతిపత్రం




ఇచ్చారు.ఈ కార్యక్రమం లో కార్పోరేటర్ కల్వచర్ల కృష్ణవేణీ జనగామ కవిత సరోజిని నాయకులు బోడ్డుపల్లి శ్రీనివాస్ తోట వేణు నిజావె-ష్దీన్ పిల్లి రమేష్ తోకల రమేష్ నూతి తిరుపతి అచ్చేవేణు దొమ్మేటి వాసు మేతుకు దేవరాజ్ అడ్లూరి రాములు తిమ్మెతి కిరణ్ జీ అల్లం అయులయ్య గుర్రం పద్మ స్వప్న తదితరులు పాల్గొన్నారు

# మండల పెద్దలకు బ్రహ్మోత్సవ ఆహ్వానం





**33వ బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను అందించిన ఆలయ ధర్మకర్త జనార్దన్**

మర్రిపాడు.(ప్రభాకర్ మేకల/వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :మర్రిపాడు మండలం పడమటి నాయుడుపల్లి గ్రామంలో మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఈ నెల 8 వ తేదీన జరగనున్న శ్రీశ్రీ మల్లెంకొండేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవానికి మహాశివరాత్రి 33వ బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను మండల పెద్దలు ఎంపిపి గంగవరపు లక్ష్మీ శ్రీనివాసులు నాయుడు దంపతులకు, మరియు అరికట్ల జనార్దన్ నాయుడు,ప్రజావైద్యులు డాక్టర్ గోపీనాథ్ కు ఇచ్చి దుశ్శాలువతో ఆత్మీయ సత్కారం నిర్వహించి ఆలయ ధర్మకర్త జనార్దన్ సవినయంగా ఆహ్వానించారు.గ్రామంలోని శ్రీశ్రీ మల్లెంకొండేశ్వర-స్వామి ఆలయం నందు మహాశివరాత్రి రోజు శ్రీ శోభకృత్నామ సంవత్సర మాఘమాస బహుళ త్రయోదశి శుక్రవారం నాడు మహాశివరాత్రి సందర్భముగా ఉదయం 6-00 గం ||ల నుండి 10-00 వరకు జరుగు పార్వతి పర్వమేశ్వర్లు కల్యాణ మహోత్సవ ములో పాల్గొనాలని కోరారు.అందుకు తమ సమ్మతిని తెలియజేయడంతో మండల పెద్దలకు మల్లెంకొండేశ్వర ఆలయ ధర్మకర్త జనార్దన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# నెల్లూరు లోకసభ వైసీపీ అభ్యర్థి విజయసాయిరెడ్డికి అఖండ స్వాగతం పలికిన రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల.





నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :నెల్లూరు పార్లమెంట్ స్థానం నుండి వైఎస్ఆర్సీపీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఖరారు చేసిన అనంతరం తొలిసారిగా నెల్లూరుకు విచ్చేసిన వేణంబాక విజయసాయిరెడ్డికి నెల్లూరు రూరల్ వైఎస్ఆర్సిపి శ్రేణులు అఖండ ఘన స్వాగతం అందించారు. నెల్లూరు గ్రామీణ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సారథ్యంలో రూరల్ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ స్థాయిలో నెల్లూరు వైసీపీ పార్లమెంట్ అభ్యర్థికి అపూర్వ స్వాగతం పలికారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని అయ్యప్ప గుడి సెంటర్ సమీపంలోని జాతీయ రహదారి వద్ద నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైస్సార్సీపీ కార్యకర్తలు, నాయకులు, పార్టీ అభిమానులు వేల సంఖ్యలో చేరుకుని రూరల్ వైఎస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో నెల్లూరుకు విచ్చేసిన నెల్లూరు ఎంపీ వైఎస్ఆర్సిపి అభ్యర్థి వి విజయసాయి రెడ్డికి అపూర్వ ఘన స్వాగతం పలికారు. జాతీయ రహదారి నుండి అయ్యప్ప గుడి సెంటర్, వేదాయపాలెం సెంటర్ ,కరెంటు ఆఫీస్ సెంటర్ ,కొండాయపాలెం గేటు సెంటర్ ,కెవిఆర్ పెట్రోల్ బంక్ సెంటర్, ఆర్టీసీ బస్టాండ్ కూడలి, మద్రాసు బస్టాండ్ కూడలి ,విఆర్సి సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్, కనకమహాల్ సెంటర్, బోసు బొమ్మ, ఆత్మకూర్ బస్టాండ్ సెంటర్, పూలే బొమ్మ సెంటర్ల మీదుగా రామ్మూర్తి నగర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రతి సెంటర్లో భారీ గజమాలతో వైఎస్ఆర్సిపి శ్రేణులు ఎంపీ అభ్యర్థి వి. విజయసాయిరెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఎంపీ అభ్యర్థిగా తొలిసారిగా నెల్లూరుకు విచ్చేసిన విజయసాయిరెడ్డి ముందుగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని కరెంట్ ఆఫీస్ సెంటర్ లోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా విఆర్సీ సెంటర్లో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, గాంధీ బొమ్మ సెంటర్లో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి, దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి, ఆత్మకూరు బస్టాండ్ సెంటర్లో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలకు నెల్లూరు పార్లమెంట్ వైఎస్ఆర్సిపి అభ్యర్థి వి. విజయసాయిరెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా నెల్లూరుకి విచ్చేసిన విజయసాయిరెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని జాతీయ రహదారి నుండి రామ్మూర్తి నగర్లోని నెల్లూరు ఎంపీ అభ్యర్థి కార్యాలయం వరకు టాప్ లేని జీబులో రోడ్ షో నిర్వహించి ప్రజలకు రెండు చేతులు జోడించి ఆప్యాయంగా పలకరిస్తూ అభివాదం చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, మేకపాటి విక్రమ్ రెడ్డి, నరసరావుపేట పార్లమెంటు ఇన్చార్జ్ డాక్టర్ పి అనిల్ కుమార్ యాదవ్, నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు నగర వైసీపీ ఇన్చార్జ్ మహమ్మద్ ఖలీల్ అహ్మద్, ఉదయగిరి ఇన్చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నెల్లూరు నగర వైసీపీ అధ్యక్షులు సన్నపరెడ్డి పెంచలరెడ్డి, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్చార్జిలు, నాయకులు కార్యకర్తలు, సియం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభిమానులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చుంచులూరు ఉన్నత పాఠశాలలో ఘనంగా సరస్వతీ పూజా కార్యక్రమం



మర్రిపాడు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :చుంచులూరు ఉన్నత పాఠశాలలో సరస్వతీ దేవి పూజా కార్యక్రమాన్ని నేడు పండుగ వాతావరణంలో ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ త్వరలో జరుగనున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు.విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి జొన్నా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో పదవ తరగతి మొదటి మైలురాయి అనీ,మంచి విజయంతో ఆ మైలురాయిని చేరుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులందరికీ రుచికరమైన విందు భోజనాన్ని మరియు పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని కీ.శే.దువ్వూరు రామ్మోహన్ జ్ఞాపకార్థం వారి కుమారులు సురేష్,మల్లికార్జున వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో చుంచులూరు సర్పంచ్ చీలపోగు చామంచయ్య,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కలిశెట్టి వెంకట రమణయ్య,విశ్రాంత ఉపాధ్యాయురాలు కంచి అరుణ,పాఠశాల ఉపాధ్యాయులు దొంతు రమణయ్య,అశోక్,పెంచలరావు,మురళీ కృష్ణ,మల్లికార్జున,శివ శంకరయ్య,చైతన్య,సయీమ్,గ్రామానికి చెందిన రాజేంద్రకుమార్,తంగేడుపల్లి సుబ్బయ్య,దువ్వూరు చెంచమ్మ,చంద్రమ్మ,గాయత్రి,ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా సేతు మాధవన్ బాధ్యతలు



నెల్లూరు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :జిల్లాలో రెవెన్యూ మరియు రీసర్వే సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ వెల్లడించారు . బుధవారం స్థానిక కలెక్టరేట్లోని ఆయన ఛాంబర్ లో నూతన జాయింట్ కలెక్టర్ పదవి భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెవెన్యూ మరియు భూ సమస్యల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటా మన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జాయింట్ కలెక్టర్ 2020 ఐఏఎస్ బ్యాచ్ కి చెందినవారు.సేతు మాధవన్ తమిళనాడు రాష్ట్రం క్రిష్ణగిరికి చెందినవారు.ఆయన గతంలో ప్రకాశం జిల్లాలో ట్రైనింగ్ కలెక్టర్ గా మరియు మార్కాపురం సబ్ కలెక్టర్ గా పనిచేశారు. రాష్ట్ర ఎం ఎస్.ఎం.ఇ శాఖలో సీఈఓ గా పనిచేస్తూ బదిలీపై నెల్లూరు జిల్లాకు జాయింట్ కలెక్టర్ గా నియమించడం జరిగిందన్నారు.

# విజృంభిస్తున్న గవదబిళ్ళల వ్యాధి



ఉదయగిరి మార్చి వాస్తవ తెలంగాణ ప్రతినిధి:ఉదయగిరి తో పాటు వరికుంట పాడు, దుత్తలూరు, మండలాల్లో ని పిల్లలకు గవద బిళ్ల ల వ్యాధి సోకి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఎప్పుడో అంతరించి పోయిన ఈ వ్యాధి మళ్ళీ పిల్లలకు సోకటంతో తల్లి దండ్రులు తీవ్ర మానసిక వేదనకు లోనవుతున్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది పట్టించుకోక పోవటం తో నాటు వైద్యాన్ని ఆశ్రస్తున్నారు. గవద బిళ్ల ల వ్యాధి లాలాజల గ్రంధులకు సంబందించిన పరోటిడ్ గ్రంధులకు సంబందించిన అంటు వ్యాధి అని వైద్యులు చెపుతున్నారు. ఈ వ్యాధి సోకిన వ్యక్తి తుమ్ము, దగ్గు మాట్లాడినప్పుడు నోటి నుండి విలువడే తుంపర్ల ద్వారా ఈ వ్యాధి ఇతరులకు అంటుకొనే ప్రమాదం ఉంది. ఈ వ్యాధి ఉన్న మండలాల్లో ఆశ, హెల్త్ సూపర్ వైజర్, వీరితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు కూడా సమాచారాన్ని అధికారులకు అందించక పోవటం వలన వైద్య పరమైన చర్యలు లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆశ వర్కర్లు కూడా గ్రామాల్లోకి వెళ్లకపోవటం వల్లనే ఈ వ్యాధి అధికారుల దృష్టికి పోవటం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి ఈ వ్యాధి పై అప్రమత్తం కావాలని ప్రజలు

## భారీ కార్ల ర్యాలీతో స్వాగతం పలికేందుకు తరలి వెళ్లిన మేకపాటి



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి రాజ్యసభ సభ్యులు వేణుంబాక విజయసాయి రెడ్డికి ఘన స్వాగతం పలికేందుకు తన అనుచరులతో భారీ కార్ల ర్యాలీతో తరలి వెళ్లారు కన్వీనర్లు వైసిపి నాయకులు కార్యకర్తలు బ్రాహ్మణపల్లి చేరుకొని అక్కడి నుంచి 200 కార్లతో ర్యాలీగా కావలి మండలం రుద్రకోటకు తరలి వెళ్లారు




## గడ్డం వారి పల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా సరస్వతి పూజ

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని గడ్డం వారి పల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం సరస్వతి పూజ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు సరస్వతి దేవి అమ్మవారి వద్ద పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక పూజలు చేశారు పబ్లిక్ పరీక్షలకు హాజ-రయ్యే పదో తరగతి విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలని అమ్మవారిని ప్రార్థించారు పదవ తరగతి విద్యార్థులకు వీడికోలు

# గడ్డం వారి పల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని గడ్డం వారి పల్లె ఉన్నత పాఠశాల ఆవరణంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమాన్ని నిర్వహించారు ఎంపీడీవో ఈశ్వరమ్మ మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి శివ కల్పన స్పెషలిస్ట్ వైద్యులు శివరాం ఠాగూర్ హాజరైన రోగులను పరీక్షించారు ఈ కార్యక్రమంలో విద్యా వైద్యాధికారి కలస పాటి వెంకట సుబ్బయ్య ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమకర్తను ఆదరించండి : ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి..

**40 రోజుల్లో ఎన్నికలకు సిద్ధంగా ఉండండి**
**జగనన్న ప్రభుత్వంలో ప్రపంచంతో పోటి పడేలా విద్యాబోధన**
**వ్యత్యాసాన్ని గమనించి ఓటు వేయండి**
**అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మేకపాటి.**

ఆత్మకురు(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను రూపకల్పన చేసి అమలు చేసిన సంక్షేమకర్త ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని, ఆయన సంక్షేమ పాలన కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ మళ్లీ ఆదర్శించాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. బుధవారం ఏఎస్ పేట మండలం పొనుగోడు, దూబగుంట గ్రామాలలో విజం-యాభవయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. విజయీభవయాత్రలో భాగంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు ప్రస్తుతం అధికారంలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించడంతో పాటు రానున్న ఎన్నికల్లో మీ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేయాలని ప్రజలను కోరారు. ప్రతి గ్రామాన్నిసంక్షేమాభివృద్ధి దిశగా నడిపేందుకు కోట్లాది రూపాయలు అందచేశారని, పొనుగోడు పంచాయతీకి డిబిటి, నాన్ డిబిటి రూపంలో 1743 మంది లబ్దిదారులకు రూ.6.43 కోట్లు అందచేయడం జరిగిందని అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా అభివృద్ధి పనుల కోసం రూ.12 లక్షలు అందచేయడం జరిగిందని వివరించారు. రెవె-న్యూ వ్యవస్థలో సంస్కరణల ఫలితంగా 105 మంది రైతుల సమస్యలు పరిష్కారమైనట్లు వివరించారు. అదే విధంగా దూబగుంట గ్రామంలో డిబిటి, నాన్ డిబిటి పథకాల కింద 1575 మంది లబ్దిదారులకు రూ.7.31 కోట్లు అందచేశారన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.13.5 లక్షలు అందచేయడం జరిగిందని, 90 మంది రైతుల సమస్యలను పరిష్కరించడం జరిగిందని అన్నారు. ఇలా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు సంక్షేమాన్ని అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాటు శ్రమించారని వివరించారు. ముఖ్యంగా సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థల ద్వారా



ప్రతి సంక్షేమాన్ని ప్రజలకు నేరుగా చేరవేశారని అన్నారు.అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి పాలన కొనసాగించిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని, 40రోజుల్లో మళ్లీ ఎన్నికలు రానున్న తరుణంలో ప్రతిపక్ష పార్టీని మళ్లీ ఇంటికే పరిమితం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని కోరారు. విద్యా వ్యవస్థలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన సంస్క-రణల కారణంగా దేశం మొత్తం మన రాష్ట్రం వైపు చూస్తుందని అన్నారు. ఈ గ్రామాల్లో 54 మంది చిన్నారులకు ట్యాబులు సైతం అందచేశారన్నారు. ఐబీతో ఒప్పందం కుదుర్చుకుని రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నట్లు వివరించారు. విద్యార్తుల భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆలోచనల నుంచి ఇలాంటి కార్యక్రమాలు వస్తున్నాయని తెలిపారు. 2014లో డ్వాక్రా రుణమాఫీ చేస్తామని హామి ఇచ్చి మోసం చేసిన ఘనుడు ప్రతిపక్ష పార్టీ నేత అని గుర్తు చేశారు. మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలకు కల్లబొల్లి మాటలు చెబుతూ ప్రజల వద్దకు వస్తున్నారని, అలంటి వారికి ప్రజలంతా బుద్ధి చెప్పాలని, జగనన్న సంక్షేమాన్ని ప్రతి ఒక్కరూ మళ్లీ ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేసుకుందామని పేర్కొన్నారు.

# జనరిక్ మందులతో అధిక ప్రయోజనం



**జనరిక్ మందులను కొనుగోలు చేయాలి**
**-డి సి ఎల్ ఓ రవి రాజశేఖర్**

గూడూరు, వాస్తవ తెలంగాణ : తక్కువ ఖర్చుతో అధిక ప్రయోజనం లభించే జనరిక్ మందులను ప్రజలు కొనుగోలు చేసుకోవాలని డివిజనల్ కో ఆపరేటివ్ అధికారి రవి రాజశేఖర్ తెలిపారు. బుధవారం గూడూరు పట్టణంలోని గూడూరు నెం 24 పిఏసిఎస్ కార్యాలయ ఆవరణంలో ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రాన్ని డీసీఎల్ఓ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిఎల్ఓ మాట్లాడుతూ దేశంలో ప్రతి పేదవాడికి ఎలాంటి ఆర్థిక భారం కాకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య ప్రయోజనం కలిగేలా ప్రధాన మంత్రి జన ఔషధీ కేంద్రాలను దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నారన్నారు.గూడూరు మండలంలోని ప్రజలకు ఉపయోగపడేలా గూడూరు నెం 24 పి ఏ సి ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసేందుకు చైర్మన్ అట్ల శ్రీనివాసులు రెడ్డి,సి ఈ ఓ యనమల. నారాయణల కృషి చేశారన్నారు. ప్రైవేట్ మందుల షాపు నిర్వాహకులు వారి లాభాల కోసం జనరిక్ మందులతో రోగాలు నయం కావని పనిగట్టుకుని అబద్ధపు మాటలు చెప్తున్నారని అవన్నీ వాస్తవాలు కావన్నారు. ప్రవేట్ షాపుల్లో అమ్మే మందులతో పోల్చుకుంటే జనరిక్ మందులు సుమారు 40 నుండి 50 శాతం తక్కువకే లభిస్తాయన్నారు.అనంతరం డి సి ఎల్ ఓ చేతుల మీదుగా తొలిసారిగా జనరిక్ మందులను విక్రయించగా చైర్మన్, సిఈఓ, తదితరులు కొనుగోలు చేశారు. వినియగదారులు జనరిక్ మందుల కొనుగోలుపై ప్రజలకు అవగాహన కల్పించి ఎక్కువ మంది కొనుగోలు చేసేలా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గూడూరు నెం 24 పి ఏ సి ఎస్ చైర్మన్ అట్ల శ్రీనివాసులు రెడ్డి, గూడూరు ఎంపిపి బూదూరు గురవయ్య,గూడూరు నెం పి ఏ సి ఎస్ సిఈఓ యనమల నారాయణ, గూడూరు నెం 24 పీ ఏ సి ఎస్ డైరెక్టర్లు మనుబోలు కృష్ణయ్య,రవీంద్ర రాజు,మాజీ ఏ ఎం సి చైర్మన్ బాబురెడ్డి,మాజీ డైరెక్టర్ లు జనార్ధన్ రెడ్డి, మంగలపూరు సర్పంచ్ వసంత రెడ్డి,వైసీపీ నాయకులు, మిటాత్మకూరు ఉప సర్పంచ్ రమణా రెడ్డి,రమేష్ యాదవ్,చంద్రమోహన్ యాదవ్,దయాకర్ రెడ్డి,సిబ్బంది నారాయణ రెడ్డి,రాజా తదితరులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028